# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | గురువారం-31- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 65 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


## ప్రజల మనస్సు గెలుచుకున్న..

# ప్రజా పాలన

### సంక్షేమ పథకాలతో ప్రజల్లో పాజిటివ్ టాక్










- ఒక్కసారిగా పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్
- డీలా పడ్డ బిఆర్ఎస్,42% బీసీ రిజర్వేషన్స్ తో బిజెపికి చెక్
- "హైడ్రా" పై ఆందోళనల నుండి అవగాహనకు వచ్చిన ప్రజలు
- సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులతో ప్రజల మనసు గెలుచుకున్న సిఎం

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరంన్నర పూర్తయిన సందర్భంలో, రాష్ట్ర రాజకీయ చిత్రపటం గణనీయమైన మార్పులను సంతరించుకుంది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ప్రజల్లో కాంగ్రెస్ పట్ల కొంత వ్యతిరేకత కనిపించినా, ఇటీవలి పరిణామాలు, ముఖ్యంగా ప్రజాకర్షక సంక్షేమ పథకాలు, హైడ్రా ప్రాజెక్ట్‌లో సాధించిన విజయాలు, మరియు రాజకీయ వ్యూహాత్మక చర్యలు కాంగ్రెస్‌కు ఊపిరిపోసాయి. అదే సమయంలో, ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్ ) గ్రాఫ్ గణనీయంగా పడిపోయింది.ముఖ్యంగా కల్వకుంట్ల కవిత చుట్టూ చెలరేగిన వివాదాల నేపథ్యంలో. ఈ స్పెషల్ స్టోరీలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలు, ఎదుర్కొంటున్న సవాళ్లు, మరియు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా దాని వ్యూహాలను విశ్లేషిద్దాం.

**సంక్షేమ పథకాలతో ప్రజల మనసు గెలుచుకున్న కాంగ్రెస్**

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, గత ఒక సంవత్సరంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది, ఇవి ప్రజల్లో సానుకూల ఆదరణను సంపాదించాయి. రూ. 21,000 కోట్లతో రైతుల రుణమాఫీ, రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 12,000 చెల్లింపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలో పు ఉచిత విద్యుత్, మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని కూలీలకు రూ. 12,000 సహాయం వంటి పథకాలు ప్రజల్లో కాంగ్రెస్‌కు మైలేజీని తెచ్చిపెట్టాయి.

మిగతా 2లో



## బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల కౌంటర్..

- పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కౌంటర్ ఇచ్చారు. పంటల కాలాలు, ఎరువుల కేటాయింపు, సరఫరాలపై బీజేపీ నేతలు అవగాహన పెంచుకోవాలని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు చేస్తున్న రాజీనామ సవాళ్లు రాజకీయల కోసం కాకుండా ఎరువుల విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి వాడాలని హితవు పలికారు. తమ ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ కోసం కేటాయించిన ఎరువులు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు.

మిగతా 2లో




## బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ విచారణకు ప్రకాశ్‌రాజ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

బెట్టింగ్ యాప్స్ కేసులో వదల బొమ్మాళీ అంటూ ఈడీ దూకుడు పెంచింది. దీనిలో భాగంగా విచారణకు రావాలంటూ, రానా, ప్రకాష్ రాజ్, మంచులక్ష్మికి ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో నటుడు ప్రకాశ్ రాజ్ ఈడీ ముందు హాజరయ్యారు. తెలంగాణ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు జరుపుతోంది. బెట్టింగ్ యాప్‌లకి సంబంధించి మనీలాండరింగ్, హవాలా లావాదేవీల ఆరోపణలపై ఈడీ ఫోకస్ చేసింది. మొత్తం 36 బెట్టింగ్ యాప్స్‌కి సంబంధించిన ప్రమోషన్స్‌పై సెలబ్రిటీలపై కేసులు నమోదు చేశారు తెలంగాణ పోలీసులు. ఓ బెట్టింగ్ యాడ్ ప్రమోషన్‌లో ప్రకాష్‌రాజ్ నటించడంతో అతనిపైనా కేసు నమోదైంది. 10రోజులక్రితం నోటీసులు ఇవ్వడంతో బుధవారం ఈడీ ముందు హాజరయ్యారు ప్రకాష్‌రాజ్.

మిగతా 2లో

# నేటి నుండి జనహిత పాదయాత్ర ప్రారంభం

- పాదయాత్ర,బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కార్యాచరణ
- సిఎం రేవంత్ తో,పీసీసీ అధ్యక్షలు మహేష్ కుమార్ ,ఇంచార్జ్ మీనాక్షి భేటీ




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా ఉన్న మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. పార్టీ పునర్వ్యవస్థీకరణ, పాదయాత్ర ప్రణాళిక, బీసీలకు రిజర్వేషన్ల సాధన కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై ముఖ్యమంత్రితో వారు సుదీర్ఘంగా చర్చించారు. జనహిత పాదయాత్రను నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న

మిగతా 2లో

# కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ

### కమిషన్ రిపోర్టుతో అసెంబ్లీలో చర్చ.. కీలక నిర్ణయాల దిశగా రేవంత్ ప్రభుత్వం..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ నెలకొంది. రేపటి(గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు ముగియనుంది. ఇప్పటికే కాళేశ్వరం కమిషన్ విచారణ పూర్తయింది. రేపు ఫైనల్ రిపోర్టుపై పీసీ ఘోష్ సంతకం చేయనున్నారు. ఆగస్టు 1వ తేదీ లేదా 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి కాళేశ్వరం రిపోర్ట్ అందజేయనుంది. జస్టిస్ ఘోష్ కమిషన్ గడువును మరో 2, 3 రోజులు రేవంత్ ప్రభుత్వం పెంచే అవకాశాలు ఉన్నాయి.

మిగతా 2లో



## రూ. 40 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు పట్టివేత

- విమానాశ్రయంలో నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో విస్తృత తనిఖీలు
- బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళ నుంచి 400 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయి స్వాధీనం
- మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తున్న అధికారులు




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వినియోగం పట్ల తెలంగాణ ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోంది. ఈగల్ టీమ్, టాస్క్‌ఫోర్స్, ఎస్ఓటీ, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాయి. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, పట్టణాల్లో జాతీయ రహదారులపై వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

మిగతా 2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రజల మనస్సు గెలుచుకున్న.. ప్రజా పాలన

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు గృహ సౌకర్యం కల్పించడం ద్వారా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో తన పట్టును బలపరిచింది. ఈ పథకాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు బంధు వంటి పథకాలకు సమాంతరంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయబడ్డాయని ప్రజలు భావిస్తున్నారు. రైతు భరోసా పథకం కింద రూ. 18,000 కోట్ల వ్యయంతో రైతులకు ఆర్థిక సహాయం అందించడం, మరియు పంటలకు రూ. 500 బోనస్ చెల్లించడం వంటి చర్యలు రైతాంగం మధ్య కాంగ్రెస్‌కు మంచి గుర్తింపును తెచ్చాయి.




**ఆందోళన నుంచి అవగాహనకు "హైడ్రా"**

హైదరాబాద్‌లో హైడ్రా ప్రాజెక్ట్ మొదట్లో వివాదాస్పదంగా మారినప్పటికీ, ఇటీవలి భారీ వర్షాల సమయంలో దాని పనితీరు ప్రజల్లో సానుకూల అభిప్రాయాన్ని రూపొందించింది. మూసీ నది ఒడ్డున అక్రమ నిర్మాణాలను తొలగించడం, వరద నిర్వహణను మెరుగుపరచడం వంటి చర్యలు హైదరాబాద్‌లో వరదల ప్రభావాన్ని తగ్గించాయి. ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన ప్రాంతాల్లో వరద నీటి నిర్వహణలో స్పష్టమైన తేడా కనిపించడంతో, ప్రజల్లో ఆందోళన స్థానంలో అవగాహన మరియు మద్దతు పెరిగింది. ఈ విజయం కాంగ్రెస్ ప్రభుత్వానికి హైదరాబాద్‌లోని పట్టణ ప్రజల మధ్య కూడా గుర్తింపును తెచ్చిపెట్టింది, ఇది గతంలో బిఆర్ఎస్ బలంగా ఉన్న ప్రాంతం.

**బిఆర్ఎస్ గ్రాఫ్ డౌన్‌ఫాల్- కల్వకుంట్ల కవిత వివాదం**

భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్ )గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించినప్పటికీ, ఇటీవలి పరిణామాలు దాని గ్రాఫ్‌ను గణనీయంగా దెబ్బతీశాయి. ముఖ్యంగా,బిఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత చుట్టూ చెలరేగిన వివాదాలు పార్టీ ఇమేజ్‌కు తీవ్ర ఆఘాతం కలిగించాయి. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆమె అరెస్టు, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి ఆరోపణలు, మరియు ఫోన్ ట్యాపింగ్ స్కామ్ వంటి వివాదాలు బిఆర్ఎస్ కు రాజకీయంగా భారీ నష్టాన్ని కలిగించాయి.

అంతేకాకుండా, కవిత బిఆర్ఎస్ లో తన తండ్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వంపై తిరుగుబాటు చేసినట్లు వచ్చిన వార్తలు పార్టీ క్యాడర్‌లో గందరగోళాన్ని సృష్టించాయి. ఈ అంతర్గత సమస్యలు, పార్టీ నాయకులు కాంగ్రెస్ మరియు బీజేపీలో చేరడం వంటి డిఫెక్షన్‌లతో కలిపి,బిఆర్ఎస్ గ్రాఫ్‌ను 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత మరింత దిగజార్చాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవకపోవడం దాని బలహీనతను స్పష్టంగా చూపించింది.

**స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బీసీలకు 42% రిజర్వేషన్**

కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తన రాజకీయ వ్యూహాన్ని బలోపేతం చేసుకుంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ముఖ్యంగా, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీ) సామాజిక వర్గాలకు 42% రిజర్వేషన్ కల్పించాలనే ప్రతిపాదనపై తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ చర్య ద్వారా, రాష్ట్రంలో సుమారు 52% ఉన్న BC ఓటర్ల మద్దతును సంపాదించాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ వ్యూహం బీజేపీ బలపడకుండా చెక్ పెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఈ విషయంపై స్పష్టమైన వైఖరిని వ్యక్తం చేస్తూ, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యం కాకపోతే, కనీసం 42% టికెట్లను బిసి అభ్యర్థులకు కేటాయించే దిశగా చర్చలు జరుపుతామని తెలిపారు. ఈ చర్య బిఆర్ఎస్ హయాంలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వకపోవడంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా కూడా పనిచేస్తుంది.

**బీజేపీకి చెక్ పెట్టేందుకు కాంగ్రెస్ వ్యూహం**

తెలంగాణలో బీజేపీ గత లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లు గెలుచుకొని తన బలాన్ని చాటుకుంది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ప్రభావాన్ని తగ్గించేందుకు బలమైన వ్యూహాలను రూపొందిస్తోంది.బీసీ రిజర్వేషన్‌తో పాటు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాలను వేగవంతం చేయడం ద్వారా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును బలోపేతం చేసుకుంటోంది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కూడా 8 సీట్లు గెలుచుకొని బీజేపీకి సమానంగా నిలిచింది, ఇది రాష్ట్రంలో దాని బలాన్ని సూచిస్తుంది.

**సవాళ్లు మరియు భవిష్యత్తు దిశ**

అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోంది. రైతు బంధు, పెన్షన్ చెల్లింపులలో జాప్యం, మరియు కొన్ని సంక్షేమ పథకాల అమలులో లోటుపాట్లపై విమర్శలు ఉన్నాయి. లగచెర్లలో ఫార్మా విలేజ్, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటి ప్రాజెక్టులపై స్థానికుల నుంచి వ్యతిరేకత కూడా ఎదురైంది. అయినప్పటికీ, ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటూ, ప్రజలతో సంప్రదింపుల ద్వారా పరిష్కార మార్గాలను అన్వేషిస్తోంది.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సంక్షేమ పథకాలు, హైడ్రా వంటి వినూత్న ప్రాజెక్టులు, మరియు బీసీ రిజర్వేషన్ వంటి రాజకీయ వ్యూహాల ద్వారా తన గ్రాఫ్‌ను గణనీయంగా పెంచుకుంది.

బిఆర్ఎస్ వివాదాలు మరియు అంతర్గత సమస్యలతో సతమతమవుతుండగా, కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తన ఆధిపత్యాన్ని నిరూపించుకునేందుకు సిద్ధంగా ఉంది. ఈ నేపథ్యంలో, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాజకీయాల్లో కొత్త శకాన్ని రూపొందిస్తోందని చెప్పడం అతిశయోక్తి కాదు.

# నేటి నుండి జనహిత పాదయాత్ర ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

ఈ పాదయాత్రకు మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈనెల 31వ తేదీ నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు పాదయాత్ర మొదటి దశగా చేపడుతున్నారు. రంగారెడ్డి జిల్లా పరిగి ప్రాంతం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుంది.

ఇంతకుముందు ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో బీసీలకు న్యాయం చేసే దిశగా చేపట్టిన ఉద్యమానికి సంబంధించిన తుదితీర్మానాలు తీసుకున్నారు. రాష్ట్రంలో బీసీ జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా ఆగస్టు 5, 6, 7 తేదీలలో రాజధాని ఢిల్లీలో మూడు రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



ఆగస్టు 5న పార్లమెంటులో వాయిదా తీర్మానం చర్చకు రావడం కోసం పార్లమెంటు సభ్యుల మద్దతు కోరనున్నారు. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన సభ నిర్వహించనున్నారు. ఇందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులు, శాసనసభ్యులు, పార్టీ నేతలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం సమర్పించనున్నారు.

ఈ ఢిల్లీ కార్యక్రమాలకు ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 50 మంది చొప్పున పార్టీ శ్రేణులు ప్రత్యేక రైళ్ల ద్వారా తరలివెళ్లనున్నట్లు సమాచారం. ఢిల్లీ పర్యటన అనంతరం రాష్ట్రంలో జనహిత పాదయాత్రను కొనసాగించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.



# బీజేపీ నేతలకు మంత్రి తుమ్మల కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి)

కానీ రాష్ట్ర బీజేపీ నాయకులు మాత్రం అరిగిపోయిన గ్రామ ఫోన్ లాగా పదే.. పదే.. 202425 యాసంగి గురించి మాట్లడటం వారి అవివేకానికి అద్దం పడుతుందని విమర్శించారు. కేంద్రం సప్లై చేసిన యూరియా రాష్ట్రంలో పక్కదారి పట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ కు తరలివెళ్లిందని నిరూపిస్తే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రాజీనామా చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఎరువుల కొరతకు సంబంధించి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విమర్శలు పూర్తిగా అసత్యమని అన్నారు.

# కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో ఏయే అంశాలు చేర్చారనే అంశం ఉత్కంఠగా మారింది. కాగా, గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంలో భారీగా అవినీతికి పాల్పడిరదనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీమ్ కోర్టు మాజీ జడ్జి పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌ను 2024లో రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్‌తో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను, పలువురు కీలక అధికారులను ఈ కమిషన్ విచారణ జరిపింది. ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్, ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన అధికారులని క్షూడా విచారించింది. కమిషన్‌కు వారు ఇచ్చిన సమాచారం కూడా కీలకంగా మారింది. అయితే దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో పనిచేసిన పలువురు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ తనిఖీల్లో పలు కీలక డాంక్యుమెట్లని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి సమర్పించారు. అయితే రేపటి (గురువారం) తో జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ పూర్తికానుంది. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

# రూ. 40 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే శంషాబాద్ విమానాశ్రయంలో నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. బ్యాంకాక్ నుంచి వచ్చిన మహిళ నుంచి 400 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పట్టుబడిన హైడ్రోఫోనిక్ గంజాయి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ. 40 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.







# బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ విచారణకు ప్రకాశ్‌రాజ్

(మొదటి పేజీ తరువాయి)

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్, మనీ లాండరింగ్ వ్యవహారాలకు సంబంధించిన దర్యాప్తును ఈడీ అధికారులు స్పీడప్ చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసుకు సంబంధించి, విచారణకు హాజరు కావాలని టాలీవుడ్ ప్రముఖ నటీనటులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న విచారణకు రావాలని దగ్గుబాటి రానాను ఆదేశించింది. ఈ నెల 30న విచారణకు హాజరు కావాలని ప్రకాష్‌రాజ్‌కు, ఆగస్టు 13న ఎంక్వైరీకి రావాలని మంచులక్ష్మికి నోటీసులు జారీ చేసింది.

బెట్టింగ్ యాప్‌లతో జరిగిన అగ్రిమెంట్లు, బ్యాంక్ ఖాతాల వివరాలు తీసుకుని రావాలని టాలీవుడ్ సెలబ్రిటీలను ఆదేశించింది. ఇక ఇదే కేసులో పేర్లున్న మిగతా నటీనటులకు సైతం దశలవారీగా సమన్లు జారీ చేయనున్నట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. ఈ వ్యవహారంలో మొత్తం 29 మంది నటీనటులతో పాటు కంటెంట్ క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సలర్లపై విచారణ జరుగుతోంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్, విశాఖపట్నంలో పోలీసులు నమోదు చేసిన ఆధారంగా ఈడీ రంగంలోకి దిగి విచారిస్తోంది. బెట్టింగ్స్ యాప్స్ వల్ల తెలంగాణ ఎంతోమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆన్‌లైన్ యాప్స్‌ను విచ్చలవిడిగా ప్రమోట్ చేయడంతో.. ప్రజలు కూడా ఆకర్షితులై.. వాటిలో డబ్బులు పెట్టి నష్టపోయారు. కొందరు లక్షలాది రూపాయలు కోల్పోయారు. దీంతో బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ప్రమోటర్స్‌గా ఉన్న సినీ సెలబ్రిటీలు, యూట్యూబర్స్ పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ..నమోదు చేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోటింగ్ చేసినందుకు కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఈడీ గుర్తించి ఈసీఐఆర్ నమోదు చేసింది. మనీ లాండరింగ్ కోణంలో కూడా ఈడీ దర్యాప్తు సాగుతోంది.



# వేములకొండ వెంకటమల్లుకు రామన్న చేయూత

ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన వేములకొండ వెంకటమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తూ నారాయణగిరి గ్రామానికి చెందిన వల్లపురెడ్డి రామ్ రెడ్డి సానుభూతితో ముందుకు వచ్చారు. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించి మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రామన్న యువసేన సభ్యులు కూడా పాల్గొన్నారు. వారు బుధవారం మృతుని ఇంటికి చేరుకొని 50 కిలోల బియ్యాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొరివి సతీష్, గంటే కృష్ణ, రామన్న యువసేన సభ్యులు పోలేపల్లి మొగిలి, బండి బిక్షపతి, రామకృష్ణ, ఎండి.అసిపు తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన రామ్ రెడ్డి సేవాభావం స్థానికంగా ప్రశంసలు పొందుతోంది

# శ్రీరామణపురం స్ట్రమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.98లక్షల నిధులు మంజూరు

- ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ నియోజకవర్గంలో రామంతాపూర్ డివిజన్ లో శ్రీరమణపురంలో హెచ్ పి గోడౌన్ నుండి ఇరిగేషన్ నాలా వరకు స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ 98 లక్షల నిధులు మంజూరు అయ్యాయి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే రామంతాపూర్ శ్రీరామణపురం లోని స్ట్రమ్ వాటర్ డ్రైనేజీ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామణపురం కాలనీ వాసులు పి రాగవేందర్ ,లుకాస్,సత్తి రెడ్డి,పోలిశెట్టి సుధాకర్,జి పాండు,బొల్లి రాజు ,సాయిబాబా,పూస శ్రీనివాస్, ఎన్.వి పాఠక్,బి ఆనంద్ కుమార్,టి నవీన్ కుమార్,పి సుధాకర్,రాజేంద్ర ప్రసాద్,మహేష్,సంతోష్,శ్రీకాంత్ రెడ్డి,కిషోర్,ఎస్ సంతోష్‌దేవిడ్ పాల్గొన్నారు.



# అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తా!

- ఎమ్మెల్యే మట్టా రాగమయి
- అభివృద్ధి కొరకు పలు మంత్రులను, చైర్మన్ లను కలిసిన..మట్టా

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్, మినిస్టర్స్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ మరియు బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మరియు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్ ని కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి చర్చించారు. ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని పెనుబల్లి మండలం, కల్లూరు మండలం లో నూతన బిసి గర్ల్స్ హాస్టల్స్ ఏర్పాటు చెయ్యాలి అని, కల్లూరు లో నూతన బిసి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చెయ్యాలి అని మరియు పెనుబల్లి, సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో నూతన టాయిలెట్స్ మరియు సత్తుపల్లి నియోజకవర్గం లో ఆర్టీసీ బస్ స్టాండ్ లు ఆధునికరణ అభివృద్ధి కార్యక్రమాలు గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ తో ప్రత్యేకంగా వారితో చర్చించి, మాట్లాడి వినతిపత్రం అందించారు.





## దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

- డిఎండబ్ల్యూయు, సీఐటీయూ.

**దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:**



కీసర మండల పరిధిలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విస్తృతస్థాయి సమావేశం జరిపి మొదటి మహాసభను నిర్వహించడం జరిగిందని సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు తెలియజేశారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రజాతంత్ర ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ వినోద ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం ఆందోళన పోరాటాలను నిర్వహిస్తుందన్నారు.

సిఐటియును పలోపేతం చేయాలన్నారు. అనంతరం సిఐటియు కీసర మండల నాయకులు చింతకింది అశోక్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలనీ, కార్మిక హక్కులను కాపాడాలి. చట్టాలను సక్రమంగా అమలు చేయాలన్నారు.

దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు : బంగారు నర్సింగరావు, ఉపాధ్యక్షులు: డప్పు కృష్ణ , చెన్నూరు కృష్ణ , ముక్కెర కృష్ణ, ప్రధాన కార్యదర్శి: గడ్డం వెంకటేష్.సహాయకార్యదర్శులు: కే. అశ్విని, కే.లావణ్య, ఎం.రాజేశ్వరి. సంయుక్త కార్యదర్శులుగా: ఎడ్ల. రాములు, బి.వెంకటేష్, ఎం. యాదమ్మ, డి.మాతమ్మ ,జి. లక్ష్మి, వీరేష్, కోశాధికారిగా: మోత్కుపల్లి రాములమ్మ, కమిటీ సభ్యులుగా:ఎన్.సుధాకర్,ఎం. యాదగిరి, కే.రాజు,బి.సుధాకర్, జి.నర్సింగరావు, ప్రకాష్, దేవేందర్, మల్లేష్, రాణి, ప్రభాకర్, నాగరాజు, పరశురాం, శశిరేఖ, భారతి, శ్యామల తదితరులను ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది.

ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారం కోసం సీఐటీయూ కృషి చేస్తుందనన్నారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) నిర్వహించే ఆందోళన, పోరాటంలో కార్మికులందరూ భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. డిమాండ్స్:రెండవ పిఆర్సి ప్రకారం మున్సిపల్ వర్కర్స్ కు 26 వేల రూపాయల జీతం ఇవ్వాలి. నైపుణ్యం కలిగిన ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు 36వేల రూపాయల జీతం ఇవ్వాలి. మున్సిపల్ వర్కర్స్ అందర్నీ పర్మినెంట్ ,చేయాలి . కార్మికులందరికీ వారంలో ఒకరోజు సెలవు ఇవ్వాలి.జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలి. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి.కార్మికులందరికీ 25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. చనిపోయిన కార్మిక కుటుంబానికి దహన సంస్కారానికి 30000 రూపాయలు ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి అన్నారు.

## సొంత నిధులతో కెనాల్ క్లీనింగ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని



**పాలకుర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డే కొత్తపల్లి గ్రామంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి స్వంత ఖర్చులతో కాలువ శుభ్రపరిచే పనులను ప్రారంభించారు.

గ్రామ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే మంగళవారం వడ్డేకొత్తపల్లి చేరుకుని, కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. వడ్డేకొత్తపల్లి నుంచి చిన్న చెరువు వరకు సాగునీరు చేరకుండా ఉన్న నేపథ్యంలో, మురుగు, మట్టి, చెత్త తొలగించి కాలువను శుభ్రపరిచే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించిన తీరు, ఆమె నాయకత్వానికి అద్దం పట్టే విధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు సేవ చేయడం తమ నైతిక బాధ్యత అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలే తన సమస్యలుగా భావిస్తున్నానని, ప్రభుత్వ సహాయం ఆలస్యం అయినా ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కేవలం పదవిని మాత్రమే కాదు, వ్యక్తిగతంగా కూడా బాధ్యత తీసుకుని ఈ పనులు చేపట్టినట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, శాఖాధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి ప్రధమ వార్షికోత్సవంకు మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్

**దమ్మాయిగూడ, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గం లో ధమ్మాయిగూడ మున్సిపల్ 4 వార్డ్ లో వంశరాజ్ మల్లేష్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడి ప్రధమ వార్షికోత్సవంకు హాజరైన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి బ్లాక్ మహిళా ప్రెసిడెంట్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్ , ఆర్ జి కె డెవలప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మంగళంపురి వెంకటేష్ , ఈ కార్యక్రమానికి ఆర్ జీ కే కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆర్ జి కె డెవలప్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఈగ రాజు ముదిరాజ్ , వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగయ్య ఆర్గనైజర్ సెక్రెటరీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.





## నూతన టీఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఝాన్సిరెడ్డి

**దేవురుప్పుల,తెలంగాణ ముచ్చట్లు:**

జనగామ జిల్లా దేవరుప్పుల మండలం రామచంద్రపురం క్రాస్‌రోడ్ సమీపంలోని కొలుకొండ గ్రామంలో టీఆర్ సంస్థకు చెందిన నూతన ఫిల్లింగ్ స్టేషన్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ప్రారంభించారు.ఈ ఫిల్లింగ్ స్టేషన్‌ను పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన వ్యవసాయ రంగంలో ప్రముఖులైన మారేటి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఝాన్సిరెడ్డి, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి ఇంధన సేవల విస్తరణ చాలా అవసరమని పేర్కొన్నారు. నాణ్యమైన ఇంధన సౌకర్యాలు అందుబాటులోకి రావడం, గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడడం శుభ సంకేతమని అభిప్రాయపడ్డారు. ఇటువంటి పరిశ్రమల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, యువజన నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఝాన్సిరెడ్డిని ఫిల్లింగ్ స్టేషన్ యజమానులు సన్మానించారు.



## గ్రామాల్లో ఉపాధి పై ఆడిట్

- ఏపీవో ప్రేమయ్య

**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు**

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేసిన పనులపై సోషల్ ఆడిట్ ఏపీవో ప్రేమయ్య మాట్లాడుతూ ఎంపీడీవో ఆదేశానుసారం ఘనపూర్ మండలం నందు నిర్వహించిన 17 వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక తేది 06082025 రోజున ఉదయం 10.00 గంటలకు మండల పరిషత్ కార్యలయం స్టేషన్ ఘనపూర్ లో హాజరు కావాలని కోరారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఘనపూర్ స్టే. మండలంలోని 18 గ్రామాలలో తేది 01042024 నుండి తేది: 31032025 వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖి బృందాలు తనిఖి నిర్వహించి, అనంతరం గ్రామాలలో గ్రామ సభలు పూర్తిచేసిన తర్వాత తుది నివేదికలను అధికారులకు సమర్పిస్తామన్నారు మండల స్థాయి" ప్రజావేదిక" ను తేది: 06082025 బుదవారము రోజున ఉదయం 10.00 గంటలకు మండల ప్రజా పరిషత్ ఘనపూర్ స్టే. కార్యలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్నామని ఇట్టి ప్రజావేదికకు సంబందిత అధికారులు అందరూ సకాలములో హాజరవ్వాలని కోరారు.



## వినాయక నగర్ బస్తీలో ఒక బాక్సింగ్ ఆణిముత్యం రేణుశ్రీ

**నేరేడ్ మెట్, తెలంగాణ ముచ్చట్లు :**

నేరేడ్ మెట్ డివిజన్ వినాయక నగర్ బస్తీలో నివసిస్తున్న చంద్రశేఖర్ కూతురు రేణుశ్రీ రాజధాని స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న అమ్మాయి,కేలో ఇండియా సిటీ ఉష ఉమెన్స్ అండర్ జూనియర్ బాక్సింగ్ కాంపిటీషన్ సోమవారం రోజున సంగారెడ్డి లో నిర్వహించారు

అందులో 48 కేజీల కేటగిరికి సెలెక్ట్ అయిన రేణుశ్రీ తన గురువు నేర్పించిన ఆటని చాకచక్యంగా ఆడి గోల్డ్ మెడల్ సాధించింది,అనంతరం తండ్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ మేము వినాయక నగర్ బస్తీలో ఒక సామాన్యమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామని

అలాగే నాకూతురుకు చిన్ననాటి నుండి క్రీడా పట్ల ఆసక్తి ఉందని గమనించి తల్లి దండ్రులు బాక్సింగ్ లో చేర్పించాము, శ్రద్ధతో బాక్సింగ్ నేర్చుకుని ముందు ముందు ఎన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నామని అన్నారు.



## సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన

- కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

నాచారం డివిజన్ లో 50 లక్షల రూపాయల వ్యయంలో సావర్కర్ నగర్ లో జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. రోడ్డు నిర్మాణం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. తొందరలోనే సావర్కర్ నగర్ లో ఉన్న ఇంకొక సమస్య అయినటువంటి మైనారిటీ గురుకుల పాఠశాల డ్రైనేజీ సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ బిఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, సంతోష్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ , కాలనీవాసులు రామ్ రెడ్డి ,రమేష్ పోలీస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కీసర పోలీస్ స్టేషన్ నూతన సీఐగా ఆంజనేయులుకు శుభాకాంక్షలు

- కీసర మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గం లో కీసర పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా ఆంజనేయులు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపిన కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ గోధుమకుంట మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య



మండల కోశాధికారి కానుకుంట శ్యామ్ కుమార్ కీసర గ్రామ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి తుడుం బాల్ రాజ్, పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



## వనమహోత్సవంలో మొక్కలు నాటిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**

కాప్రా డివిజన్ లోని సి.యస్. నగర్ కాలనీలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి, ఆకు పచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏటా జూలై నెలలో నిర్వహిస్తోందని తెలిపారు. మొక్కలు నాటుదాం పర్యావారణాన్ని కాపాడుదాం అని నినాదాన్నందించారు. ప్రతి ఒక్కరు భాధ్యతగా మొక్కని నాటాలని పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ మొక్కలు పెంచడం ద్వారా వాతావరణం లో ఆక్సిజన్ శాతం పెరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యుబిడి మానేజర్ లోకేష్, సి యస్ నగర్ ఆర్ డబ్ల్యు ఏ మెంబర్స్ వర ప్రసాద్, నాయర్, రచనా రెడ్డి, మణి,డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు గారు, జిల్లా ఏఎంసి డైరెక్టర్ పూర్ణయాదవ్ , కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, శ్రీకాంత్ గౌడ్, మల్లారెడ్డి, నరేందర్ గౌడ్, జి సత్యనారాయణ, టి శ్రీహరి, శ్రీధర్ రెడ్డి, సంతోష్ చారి, సురేందర్ రెడ్డి, సోమ్ నాథ్, మనోజ కుమార్, డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల ఆశ్రమానికి సరుకులు అందజేత

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( ట్రస్మా ) రాష్ట్ర నాయకులు సూరపనేని శేష్ కుమార్ మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం సత్తుపల్లి డివిజన్ ట్రస్మా ఆధ్వర్యంలో స్థానిక సిద్ధారం రోడ్ లో గల "దివ్యాంగుల సేవ ఆశ్రమం" వికలాంగులకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. ప్రైవేటు విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి శేష్ కుమార్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, సంఘ బాధ్యులు చీకటి శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, పులి శ్రీనివాసరావు, చైతన్య మురళి, శాంతినికేతన్ శ్రీనివాసరావు, స్వర్ణిక దివ్యాంగుల ఆశ్రమ నిర్వాహకులు వలపర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

- **కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

భూభారతి దరఖాస్తుల నిక్షిప్త ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసి, తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్పష్టం చేశారు. బుధవారం ఐనవోలు తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల ఆన్‌లైన్ పరిస్థితి, భూముల నమోదు ప్రక్రియను కలెక్టర్ సమీక్షించారు. తహసీల్దార్ విక్రమ్ కుమార్ నుంచి దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, పత్రాలను పరిశీలించారు.



అనంతరం తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ అధికులతో సమావేశమైన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రామాణికంగా పరిశీలించి, క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో రెవెన్యూ నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

కల్లూరు ఏసిపి ఏ.రఘు ఉత్తర్వుల మేరకు సత్తుపల్లి ఇన్స్పెక్టర్ టి.శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై ఎన్.వీరేందర్ మరియు సిబ్బంది కలిసి పెట్రోలింగ్ మరియు వాహనాలు తనిఖీలో భాగంగా సత్తుపల్లి, వేంసూర్ రోడ్డులో మెట్ట ఆంజనేయ స్వామి గుడి వైపుకు పెట్రోలింగ్ చేసుకొంటూ వెళ్తుండగా, అక్కడ తచ్చటలాడుతున్న కందుకూరి సోమాచారి(40), మారోజు సూర్యప్రకాశ్(40), కందుకూరి రత్నగిరి(32)అను ముగ్గురు దొంగలను పట్టుకొని వారి వద్ద నుండి 21.5 గ్రాముల బంగారపు ముద్ద, 200 గ్రాముల వెండి వస్తువులు, రెండు సెల్ ఫోన్స్, మరియు నగదు 9400/ రూపాయలు స్వాదీన పరచుకొని వారిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడం జరిగింది. ఈ క్రమంలో ఇన్స్పెక్టర్ టి.శ్రీహరిని, ఎన్.వీరేందర్ ఎస్ఐని, సిబ్బందిని.. ఏసిపి ఏ.రఘు అభినదించారు.




# మంచిర్యాలలో వందే భారత్, కేరళ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

**సింగరేణి ప్రజల హక్కుల కోసం ఎంపీ వంశీకృష్ణ**

**పెద్దపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**

సింగరేణి ప్రాంతమైన మంచిర్యాల నుంచి రైల్వే శాఖకు ఏటా దాదాపు పదివేల కోట్ల నుంచి పదిహేనువేల కోట్ల రూపాయల వరకు ఆదాయం లభిస్తోందని పెద్దపల్లి లోక్‌సభ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. ఇంతటి ఆదాయాన్ని అందిస్తున్న ప్రాంత ప్రజలు, కొన్ని ముఖ్యమైన రైళ్లు తమ పట్టణంలో ఆగాలని కోరుతున్నప్పుడు, దాన్ని పట్టించుకోకపోవడం ఎంతకైనా అన్యాయమని అన్నారు.

ఇన్నాళ్లుగా వందే భారత్, కేరళ ఎక్స్‌ప్రెస్ రైళ్లను మంచిర్యాలలో ఆపాలని ప్రజలు, సింగరేణి కార్మికులు, విద్యార్థులు కోరుతూ వస్తున్నారని, ఇది ప్రజలకు అనుకూలమైన నిర్ణయంగా ఉంటుందని వంశీకృష్ణ స్పష్టంచేశారు. అయినా ఇప్పటివరకు కేంద్ర రైల్వే శాఖ నుంచి ఎలాంటి స్పష్టత లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. "మన బొగ్గు తీసుకెళ్లి ఆదాయం పొందుతున్నారు, కానీ ఆ ఆదాయాన్ని అందజేసే ప్రాంత ప్రజలకు కనీసం రైలు ఆగే అవకాశం కల్పించటం లేదు. ఇది తక్షణమే మారాలి" అని ఆయన కేంద్రాన్ని కోరారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ప్రజల తరఫున, ముఖ్యంగా మంచిర్యాల ప్రాంత ప్రజల అవసరాలపై దృష్టి పెట్టి వందే భారత్, కేరళ ఎక్స్‌ప్రెస్ రైళ్లను మంచిర్యాల రైల్వే నిలయంలో ఆపాలని మరోసారి గట్టిగా డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.



## సత్యనారాయణ కాలనీ లో వాటర్ పంపింగ్ మోటార్ రిపేరింగ్ చేయించిన

- **నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి**

**నాగారం, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ నియోజకవర్గం లో నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీ లో వాటర్ పంపింగ్ మోటార్ కాలిపోవడం తో సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బోర్వెల్ శ్రీనివాసరెడ్డి , కాలనీవాసులు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేయడం జరిగింది.తక్షణమే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి మోటర్ దగ్గరుండి రిపేరింగ్ చేపిస్తున్న ముప్పు శ్రీనివాస్ రెడ్డి కి కాలనీ తరఫున అసోసియేషన్ తరఫున ధన్యవాదములు .ఈ ప్రోగ్రాం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్యా నాయక్, బోర్వెల్ శ్రీనివాస్ రెడ్డి, టిజిఎస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, భద్రు నాయక్ కాలనీవాసులు మరియు అసోసియేషన్ వాళ్లు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

- **హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వాటి పురోగతి గురించి, పనులు పూర్తి చేయడంపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సుష్మ, వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగే విధంగా, బిల్లుల చెల్లింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా నడికూడ తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.






## మందు బాబులకు నిలయంగా మద్దిగట్ల ప్రాథమిక పాఠశాల

- **పాఠశాలకు గేటు లేకపోవడంతో లోపలికి ప్రవేశిస్తున్న మద్యం ప్రియులు**
- **ఫెండింగ్ బిల్లులు రాక చేతులెత్తేసినసిన కాంట్రాక్టర్లు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

చదువుల తల్లి సరస్వతి కొలువుండే పాఠశాలల్లో మద్యం ప్రియులకు అడ్డాగా మారింది.పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాత్రి ఆకాతాయిలు మద్యం సేవించి ఖాళీ విస్తరాకులు, మద్యం కింగ్ ఫిషర్ బీర్ల బుధవారం ఉదయం దర్శనం ఇచ్చాయి. గతంలో ఎనర్జీఎస్ ద్వారా పాఠశాల ప్రహరీ నిర్మాణం, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాల పై కప్పు,బాత్రూమ్ నిర్మాణం కోసం పనులు మంజూరు అయినప్పటికీ వారు కాంట్రాక్టురులు నిధులు మంజూరు కాకపోవడంతో వారు చేసేది లేక పనులు పనులు సగానికి చేసి అర్థంతరంగా నిలిపివేశారు.కనీసం పాఠశాలలో విద్యార్థినిలకు బాత్ రూం లేకపోవడంతో చేసేది లేక ఉపాధ్యాయులు అడ్డంగా చీరలు కట్టి మూత్రశాలగా నెట్టుకొస్తున్నారు. పాఠశాలకు ప్రహరీ గేటు లేకపోవడంతో రాత్రి వేళ మద్యం ప్రియులు లోపలికి ప్రవేశిస్తున్న మద్యం సేవించి విచ్చల విడిగా మద్యం సీసాలు,విస్తరాకులు ఉదయం దర్శనమిస్తున్నాయి.వీటిని చూసిన ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలనా...? పర్మిట్ రూమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజును వివరణ కోరగా పాఠశాల ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని అన్నారు.వీటిని జాగ్రత్తగా చూసుకునేది గ్రామస్తులదే అన్నారు. వీటిని అరికట్టాలంటే అతి త్వరగా పాఠశాల ప్రహరీ గేటు ఏర్పాటు చేయాలని అన్నారు.





## షాదుల్లా నగర్ బస్తీ లో మూలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే వినతి

- **మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ని ఉష శ్రీ ఆధ్వర్యం లో కలిసి మౌలాలి డివిజన్ షాదుల్లా నగర్ బస్తీ లో సమస్యలు సీసీ రోడ్లు వేయించాలని, పారిశుద్ధ నిర్వహణ చేయాలని, వీధి దీపాలు వేయించాలని, విద్యుత్ సమస్యలు, డ్రైనేజ్ సమస్య పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు డబుల్ బెడ్ రూమ్లు పెన్షన్లు అందేలా చూడాలని, మహిళా భవనం నిర్మించాలని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు గాను ఎమ్మెల్యే స్పందించి వెంటనే సంబంధిత అధికారుల కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉషా శ్రీ, పర్వీన్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపక్షం ఖమ్మం టౌన్ పాత్రికేయులు ఇంద్రసేనకు ఆర్థిక సహాయం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన ఇంద్రసేన భార్య వీరకుమారి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన ఇంద్రసేనకు ఆర్థిక సహాయంను ప్రజాపక్షం ఉమ్మడి ఖమ్మం జిల్లా బీరో చీఫ్ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు ప్రజాపక్షం పేపర్లో పనిచేసే జిల్లా మీడియా మిత్రులందరు కలిసి వారికి 21000 వేల రూపాయలు 50 కేజీ బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖర్జున్ రావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ప్రజాపక్ష మీడియా మిత్రులు ప్రసాద్ కృష్ణార్జున్ రావు శ్రావణ్ నరేష్ తదితరులు ఉన్నారు



TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్







# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం

- **మంత్రి పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తు చేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమంపై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. "ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు

- **ఒకే రోజు 22968 రేషన్ కార్డుల పంపిణీ**
- **వనపర్తి ఎమ్మెల్యే మేగారెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**




వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి మండలాలకు సంబంధించి బుధవారం 22968 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో, 3489 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

అదేవిధంగా పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి (పుల్లన్న యాదవ్) ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, 4843 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో, ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు.నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన సాగునీటి కాలువలకు, బొక్కలు పెట్టి తామే నీరు తెచ్చామని, పేర్లు మార్చుకొని తిరిగినంత మాత్రాన అది సార్ధకం అయిపోదని ఎమ్మెల్యే దూషించారు.కాంగ్రెస్ సర్కార్ పాలనపై, సీఎం రేవంత్ రెడ్డి గారి పై అనునిత్యం విమర్శలు చేసే కేటీర్ కు ఎమ్మెల్యే నేరుగా సవాల్ విసిరారు. ఆర్టీసీ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు,

ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులు విశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి.సాయిచరణ్ రెడ్డీ, ఘనపూర్ సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామరాజు, వెంకట్రావు, మండల ఆధ్యక్షుడు విజయ్ కుమార్, రమేష్, ఆగారం ప్రకాష్, పెద్దమందడి మండలానికి చెందిన వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు కె.రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, టి. రఘుప్రసాద్, మాజీ జడ్పీటీసీ కె.వెంకటస్వామి, శంకర్ నాయక్, తహసీల్దార్ ఎన్.సరస్వతి, డిఎస్. మహేష్, సుదర్శన్ రెడ్డి, గట్టు యాదవ్, టైలర్ రవి, రాఘవేంద్ర, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పెంపొందించేలా బోధన సాగాలి

- **జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను మెరుగుపరచే విధంగా బోధన పద్ధతులు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం ఐనవోలు మండలంలోని మరియపుర గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, మూడో, ఐదో తరగతి విద్యార్థులతో పాటు తొమ్మిదో, పదో తరగతి విద్యార్థులకు గణిత సంబంధిత ప్రశ్నలు వేశారు. విద్యార్థుల ప్రతిస్పందనను పరిశీలించారు. బోర్డుపై ప్రశ్నలు రాయించి వారి అభ్యాస స్థాయిని అవగాహన చేసుకున్నారు. బోధనా విధానాన్ని గమనించిన కలెక్టర్, ఉపాధ్యాయులకు పాఠ్యాంశం బోధన విధానం మెరుగుపరచాలని సూచించారు. తర్వాత పాఠశాలలకు సంబంధించిన రికార్డులను, వంటగదిని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారీ జరుగుతున్నదో లేదో వంట కార్మికులు, ఉపాధ్యాయులను ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందేలా చూడాలని ఆదేశించారు. అలాగే తరగతి గదులు, పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.

**అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

అంతకుముందు ఐనవోలు మండలం సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. తల్లులు, గర్భిణీలతో మాట్లాడిన కలెక్టర్, గ్రామంలోని చిన్నారులు ప్రైవేట్ పాఠశాలలకు ఎందుకు వెళ్తున్నారో స్థానికులను ప్రశ్నించారు.అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని, ఐదేళ్ల లోపు పిల్లలను అక్కడ చేర్పించాలని సూచించారు. అలాగే, గర్భిణీలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా లభించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సెక్రెటరీ అలగు వర్షిణీని సస్పెండ్ చేయాలి

- **వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**




పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల పట్ల బాధ్యతరహితంగా గురుకులాల్లోని విద్యార్థినులను మీరేమైనా ఉన్నత కుటుంబాల నుండి వచ్చినవారా... బెల్లు కొట్టగానే మీ చేతుల్లోకి అన్నం రావడానికి అంటూ అవహేళనగా మీ మరుగుదొడ్లు కడుక్కోవాలి, మీ ఇంట్లో కొడుక్కోరా అంటూ అహంకారంగా, అవమానకరంగా మాట్లాడిన ఎస్సీ గురుకుల సెక్రెటరీ అలగు వర్షిణీ ని సస్పెండ్ చేయాలని ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యూజార్జిరెడ్డి, పిడిఎస్యూ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన వామపక్ష విద్యార్థి సంఘాల విలేకరుల సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటుకల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జార్జిరెడ్డి పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు మందా సురేష్, పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ లు మాట్లాడుతూ... పేద, బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ వారి ఉన్నత చదువులకు పాటు పడాల్సిన గురుకులాల సెక్రెటరీ ఐఏఎస్ అధికారిని అలగు వర్షిణీ ఖమ్మం జిల్లా గురుకులాల సందర్శనకు వచ్చిన సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాలు గురుకులాల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళితే కనీసం బాధ్యత గల అధికారిగా వినతిపత్రం తీసుకోకుండా రెండు చోట్ల కూడా తప్పించుకొని పారిపోయి అహంకారం ప్రదర్శించారని విద్యార్థి సంఘాల నేతలు మండి పడ్డారు. 202526 విద్యా సంవత్సరం ప్రారంభంలోనే గురుకులాల్లో చదువుకొనే దళిత, పేద, బడుగు, బలహీనవర్గాల విద్యార్థినులను ఉద్దేశించి బాత్రూంలను కడుక్కోలేరా, మీరేమైనా ఉన్నత కుటుంబాల నుండి వచ్చారా... బెల్లు కొట్టగానే మీ వద్దకు అన్నం రావడానికి అని అహంకారంగా మాట్లాడారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలు అనేక సమస్యలతో తాండవిస్తుంటే, సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతుంటే అలాంటి గురుకులాలను పట్టించుకోవాల్సింది పోయి, సమస్యలను వినకుండా, ఒక ఐఏఎస్ అధికారిగా బాధ్యతగా రహితంగా విద్యార్థి సంఘాల పట్ల అహంకారం ప్రదర్శించడాన్నీ వామపక్ష విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండించారు. గురుకులాల్లో గత 15 సంవత్సరాలుగా నిస్వార్థంగా అతి తక్కువ జీతాలతో పని చేస్తున్న గురుకుల కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎసిటీ సిబ్బందిని వారి పనిని పరిశీలించి జీతాలు పెంచాల్సింది పోయి నిర్దాక్షిణ్యంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా వారిని తొలగించడం దారుణమన్నారు. గురుకుల విద్యార్థులు ఉన్నతి కోసం పనిచేసిన వారి కుటుంబాలు నేడు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుండి గురుకులాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, విద్యార్థినులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో విద్యార్థుల సంఖ్య సగానికి సగం పడిపోయిందని దానికి కారణం గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి అని విమర్శించారు. గురుకుల విద్యార్థుల ఉన్నత, మెరుగైన చదువుల కోసం పాటుపడాల్సిన సెక్రటరీ వాటిని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. సెక్రెటరీ చేస్తున్న అహంకార పనులకు వ్యతిరేకంగా గురువారం జిల్లా, నియోజకవర్గాల కేంద్రాల్లో గురుకుల సెక్రెటరీ అలగు వర్షిణీ దిష్టిబొమ్మ దగ్ధం ఉంటుంది అని, ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనివెడల పెద్ద ఎత్తున ఆందోళనకు వెనకాడబొమనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు త్రినాధు, మనోజు, అజయ్, లోకేష్, మనోజు, వెంకటేష్, జంపన్న వరుణ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన అంగన్వాడి టీచర్లు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్లు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం గ్రామంలోని భవిత సెంటర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డిని అంగన్వాడి టీచర్లు సునీత, లక్ష్మి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆదరణ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఏదులాపురం మున్సిపాలిటీ.. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ఒక నిజమైన ప్రజానాయకుడి లక్షణమని మరోసారి చాటారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు తోడుగా నిలుస్తూ బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, నాయుడుపేట ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... "ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత దుఃఖ సమయంలోనూ ప్రజలతో నిలబడటం పొంగులేటి ప్రత్యేకత అని, ఆయన ప్రేరణతో పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులు ఈ సాయం తమకు తాత్కాలికంగా ఓదార్పునిచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తల్లాడలో వెంకటసాయికృష్ణ ట్రేడర్స్ సిమెంట్ షాప్ ప్రారంభం..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



తల్లాడలోని కొత్తగూడెం వెళ్లే రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకట సాయి కృష్ణ ట్రేడర్స్, సిమెంట్ జనరల్ షాపును బుధవారం ప్రారంభించారు. తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గోవిందు మురళి, శ్రీను ఆధ్వర్యంలో ఈ షాపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తల్లాడతో పాటు చుట్టుపక్కల గ్రామాల నాయకులు, వ్యాపారవేత్తలు, హాజరై షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ, పట్టణ ప్రముఖులు వ్యాపారస్తులు రాజకీయ నాయకులు హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అన్నారుగూడెం నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు కె.వి, పొన్నం కృష్ణయ్య, గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, సుజాతనగర్ కు చెందిన రియల్ ఎస్టేట్ యజమాని, తెలంగాణ పత్రిక కొత్తగూడెం చుంచుపల్లి రిపోర్టర్ కే. వెంకట్ హాజరయ్యారు. షాపులో ఇనప కడ్డీలు, సిమెంట్ కట్టలు, పరదాలు, కట్టుబడికి సంబంధించిన అన్ని వస్తువులు అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో సరఫరా చేయటం జరుగుతుందన్నారు.

# ఆగస్టు 2న జాబ్ మేళా నిర్వహణ ....

- **జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

హెచ్ సి ఎల్ టెక్ ఆధ్వర్యంలో 202324, 202425 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగంలో ఐటీ, డిపిఓ ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం కోసం ఆగస్టు 2న స్థానిక నయా బజార్ జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, ఎంఇసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులు, 75 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని, ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 2న నయాబజార్ జూనియర్ కళాశాలలో ఉ. 9.00 గంటలకు ఎస్ఎస్సి పాస్ మెమో, ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్/ఆన్లైన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ నకలు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ లతో హాజరుకావాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అన్నారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం హెచ్ సి ఎల్ ప్రతినిధి ఫోన్ నెంబర్లు 8341405102/7981834205 లను సంప్రదించాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# తెలంగాణకు బొగ్గు, విద్యుత్ విషయంలో అన్యాయం కొనసాగిస్తే ఊరుకోము

- లోక్‌సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్రానికి బొగ్గు, విద్యుత్ అవసరాలపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభ వేదికగా గళమెత్తారు. రాష్ట్రానికి అప్రతిష్ఠ కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ప్రవర్తిస్తోందని విమర్శించిన ఆమె, బొగ్గు కేటాయింపులో తెలంగాణను విస్మరించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాకులు ఇప్పటికీ కేటాయించకపోవడం వల్ల విద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమల అభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే ఇంధన కొరతతో రాష్ట్రంలోని



విద్యుత్ సంస్థలు, పారిశ్రామిక వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, తక్షణమే బొగ్గు బ్లాకుల కేటాయింపు జరగాలని డిమాండ్ చేశారు.

**ప్రజా ప్రయోజనాల కోసం కేంద్రాన్ని నిలదీస్తూ గట్టిగాస్పష్టం చేసిన డాక్టర్ కావ్య**

"తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేంతవరకు కేంద్రాన్ని వదలము" అని లోక్‌సభలో ధైర్యంగా ప్రకటించిన డాక్టర్ కావ్య, ప్రభుత్వ యాజమాన్యంలోని సింగరేణి సంస్థను బలోపేతం చేయడం ద్వారానే రాష్ట్ర ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా సుసాధ్యం అవుతుందని వివరించారు. ప్రస్తుతంగా ఖాళీగా ఉన్న, లేదా ప్రైవేటు సంస్థలు విఫలమైన బ్లాకులను తిరిగి ప్రభుత్వ సంస్థలకు కేటాయించాలని స్పష్టం చేశారు.

**కేంద్రమంత్రి సమాధానం – తెలంగాణకు పరిమిత హామీలే**

ఈ సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నుంచి వచ్చిన లిఖితపూర్వక సమాధానాన్ని లోక్‌సభకు వెల్లడించిన డాక్టర్ కావ్య, ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలోనూ బొగ్గు కేటాయింపులు రూల్‌బేస్ విధానానుసారం జరుగుతున్నాయన్న కేంద్ర హామీపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్రం తెలిపినప్పటికీ, అది ఆచరణలో ప్రతిఫలించాలన్నది డాక్టర్ కావ్య అభిప్రాయం.

**మూలస్థాయిలో నుంచే పోరాటం కొనసాగించాల్సిన అవసరం**

వనరుల పంపిణీలో పారదర్శకత, సమగ్రత పాటించకపోతే తెలంగాణ వెనకపడే ప్రమాదం ఉందని హెచ్చరించిన డాక్టర్ కావ్య, రాష్ట్ర హక్కుల కోసం పోరాటం తామేదైనా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు.

# యూకే సినీప్లెక్స్ 4–స్క్రీన్ మల్టిప్లెక్స్ సినిమా థియేటర్ ప్రారంభోత్సవం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ప్రముఖ నిర్మాత దిల్ రాజు

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్ కు కొత్త సినిమా ప్రపంచం యూకే సినీప్లెక్స్ నాచారం లో అత్యంత విలాసవంతమైన అనుభవం. వినోదానికి నూతన శిఖరం.

ఉప్పల్ నియోజకవర్గంనాచారం డివిజన్ లో యూకే సినీప్లెక్స్ 4స్క్రీన్ మల్టిప్లెక్స్ సినిమా థియేటర్ ప్రారంభోత్సవం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ప్రముఖ నిర్మాత దిల్ రాజు. హైదరాబాద్ నగరంలో వినోదానికి సంబంధించిన దృశ్యం మరో మెట్టు పైకి వెళుతోంది.నాచారం హృదయంలో నూతనంగా ప్రారంభమవుతున్న యూకే సినీప్లెక్స్,ఒక విలాసవంతమైన 4స్క్రీన్ మల్టిప్లెక్స్.ఇది కేవలం సినిమా థియేటర్ మాత్రమే కాదు ఇది ఓ అనుభూతి. అత్యాధునిక సాంకేతికతతో పాటు, అత్యుత్తమ సౌకర్యాలు కలిగిన ఈ సినీప్లెక్స్ సినిమా





ప్రేమికులకు, కుటుంబాలకు ప్రీమియం అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది.

ఇక్కడ అందరూ ఆస్వాదించగల సౌకర్యాలు ఉన్నాయి మృదువైన సీటింగ్, ప్రీమియం రీక్లైనర్లు, సౌకర్య వంతమైన సోఫాలు, అట్మోస్ సౌండ్, లేజర్ ప్రొజెక్షన్ మరియు సిల్వర్ స్క్రీన్లు - ప్రతి అంశం ప్రేక్షకులను ఒక సినిమాటిక్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా రూపొందించబడింది. దీనితో పాటు, లైవ్ కౌంటర్లు, పిజ్జాలు, శాండ్విచ్లు, డెజర్ట్లు వంటి రుచికరమైన ఫుడ్ & బివరేజెస్ కూడా అందుబాటులో ఉన్నాయి అన్నీ ఒకే గదిలో!

ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమ ప్రముఖుల సమక్షంలో: భరత్ నారాగ్ ,సునీల్ నారాగ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు , శిరీష్ రెడ్డి, పృతికా ఉదయ్, రుషిల్ ఉదయ్, రాజకీయ ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్. యు కె సినీప్లెక్స్ నాచారం లో ఆగస్టు 31 నుండి ప్రజలకు అందుబాటులోకి వచ్చినది ఇక్కడ సాంకేతికత, విలాసం మరియు రుచి అన్నీ కలిసే వినోదానికి కొత్త నిర్వచనం అందించబోతున్నాయి.వారాంతపు బ్లాక్బస్టర్ అయినా కావచ్చు, ఆకస్మికంగా ప్లాన్ చేసిన మూవీ నైట్ అయినా కావచ్చు - యూకే సినీప్లెక్స్ నాచారం మీకు అద్భుతమైన వినోదానికి శ్రేష్ఠమైన గమ్యస్థానం.

# ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడండి, ప్రభుత్వ భూములను పరిరక్షించి,

- ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా భూములు కేటాయించండి
- జిల్లా కలెక్టర్ మను చౌదరి కి వినతి
- మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ని అంతాయిపల్లి లోని కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల, ప్రభుత్వభూముల పరిరక్షణ, మరియు ప్రజా అవసరాలకు అనుగుణంగా భూముల కేటాయింపులు వంటి పలు విషయాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి , సంబంధిత కాలనీ, బస్తీ వాసులు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని, కబ్జాల నుంచి కాపాడి ప్రజా ఉపయోగపడే విధంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు కేటాయించా లని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఆరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు, లైబ్రరీలకు 15 వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం నిధులు ఉన్నాయి, ప్రభుత్వ భూములు కేటాయిస్తే జిహెచ్ఎంసి ద్వారా యూపీహెచ్ సీ లు కట్టడానికి సిద్ధంగా ఉన్నారని

మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లకు కోసం భూములు కేటాయించా లని నియోజకవర్గంలోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించడం జరిగిందని ఆ ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకొని మల్టీపర్పస్కు కేటాయిస్తే జిహెచ్ఎంసి ద్వారా నిర్మించుకోవడానికి వీలవుతుందని

ముస్లిం, క్రిస్టియన్లకు స్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని





తెలిపారు.ఇటీవల జరిగిన దిశ మీటింగ్ లో గతంలో జరిగిన దిశ మీటింగ్ లో పేర్కొన్న అంశాలను పరిగణలకు తీసుకొని వాజ్‌పాయ్ నగర్ లో ఉన్న ఇంటర్మీడియట్ కాలేజ్ , డిగ్రీ కాలేజ్ లో ఉన్న పరిస్థితులను వివరించినప్పు డు అర్థం చేసుకొని సందర్శించి వెంటనే రెండున్నర కోట్ల నిధులను కేటాయించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

అలాగే అదనపు తరగతి గదులు నిర్మించడానికి చర్యలు తీసుకున్నారు ,

మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి మెరుగైన వసతులకు కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని మల్కాజ్గిరి లో అత్యధికంగా బ్రాహ్మణ కులస్తులు ఉండడంతో వారు కర్మకాండలు చేసుకోవాలను కున్న పెళ్లిలు చేసుకోవాలనుకున్న, పేద బ్రాహ్మణులకు అవసరాలకు వాడుకునే విధంగా బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని కోరారు.

జీవో 58, 59 ద్వారా దరఖాస్తు చేసుకున్న పేదలను గుర్తించి అవకతవకలు జరగకుండా పరిశీలించి జీవో 59 ద్వారా డబ్బులు చెల్లించిన వారికి ల్యాండ్ రెగ్యులరైజేషన్ చేయాలని,

ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని కాపాడాలని గతంలో ఇచ్చిన దరఖాస్తులకు చర్యలు చేపట్టడం జరిగిందని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కూడా స్పందన లభించడం జరిగింది అక్కడినుంచి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ పంపించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది.

కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు , సర్వేనెంబర్ 844 హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ల మధ్య, మల్కాజ్గిరి మారేడుపల్లి మండలాలు భౌగోళిక సరిహద్దులు సూచించకపోవడంతో దాదాపు 55 ఎకరాల స్థలం కబ్జాలకు గురి అవుతున్నాయని అలాంటి స్థలంలో నవోదయ స్కూల్లో ఏర్పాటు చేసే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని , ఎ.డి. సర్వే చేయించాలని.

ఇటీవల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మంత్రి డి. శ్రీధర్ బాబు ని కలిసి సబ్ రిజిస్టర్ ఆఫీస్, డిగ్రీ కాలేజ్ స్థలం కేటాయించాలని కోరగా కలెక్టర్ ని ఆదేశిస్తూ రాసిన లేఖలను అందజేయడం జరిగింది .

సర్వే నెంబర్ 844 హిల్ టాప్ కాలనీలో ప్రభుత్వ భవనమును అంగన్వాడీ సెంటర్ కు లేదా మహిళా భవన్ కేటాయించాలని . సర్వేనెంబర్ 278 టెలికం కాలనీ వినోబా నగర్ లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని అదే విధంగా యాప్రాల్ సర్వేనెంబర్ 171 లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ల నిర్మించాలని

సర్వేనెంబర్ 582 మరియు 583 ప్రభుత్వ స్థలాన్ని కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని. అల్వాల్ జొన్న బండ ప్రాంతంలో సర్వేనెంబర్ 22 , 23లో ప్రజల కొనుక్కున్న ఫ్లాట్లను కబ్జా చేసి ప్రైవేటు వ్యక్తులు రాక్ ల్యాండ్ ఎవెన్యూ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని స్థలాన్ని పరిరక్షించి అక్కడ నూతన భవనాలకు అనుమతులు ఇవ్వకూడదని.

మౌలాలి ప్రాంతంలో వోక్స్ బోర్డ్ భూములలో రిజిస్ట్రేషన్స్ జరిగేలా కృషి చేయాలని. పేద మహిళలకు ఉపాధి కల్పన కొరకు కుట్టు మిషన్లు అందజేయాలని . పై విషయాలను ఎమ్మెల్యే వినతి పత్రాలను అందజేస్తూ కలెక్టర్ కి సవివరంగా వివరించారు. అందుకుగాను కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి తోడ్పడు తానని తెలియజేశారు.

ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, తోట నరేందర్ రెడ్డి ,డోలి రమేష్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి,లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్,యాదగిరి గౌడ్, రాజశేఖర్ రెడ్డి, రాజు, విజయ్ శేఖర్, జనార్ధన్, అరవింద్, అరుణ్, విజయ్, ఉష శ్రీ, సూర్యకుమారి, పర్వీన్ వివిధ కాలనీ ,బస్తీ వాసులు, కుల సంఘాల నాయకులు, మహిళలు కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా ప్రభుత్వములో మహిళలకు 2500 ఇవ్వాలి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలో రుణమాఫీ చేశారు బుధవారం చింతకాని మండలం నేరడ గ్రామంలో గ్రామపంచాయతీ ఆఫీస్లో రుణమాఫీ జరిగిన రైతుల పేర్లతో ఫ్లెక్సీ ప్రదర్శించడం జరిగినది ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కోసం గత అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుల్లో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పార్టీ మద్దతుతో ఈ ప్రభుత్వ ఏర్పాటు చేయడంలో కీలకంగా పని చేశాము అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలతో పాటు ప్రజా పాలన ఆరు గ్యారంటీలో మహిళలకు 2500 రూపాయలు ఇస్తామన్న పథకాన్ని కూడా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోపే అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఒక ఈ గ్రామములో 538 మందిరి రైతులకు 3 కోట్ల 65 లక్షల 95,440 రూపాయలు రుణమాఫీతో రైతులకు మేలు జరిగిందంటే రాష్ట్రంలో ఇన్ని



వేల లక్షల మంది రైతుల్లో కళ్ళల్లో ఆనందాన్ని ఇచ్చిన ఈ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వాన్ని సిపిఐ పార్టీ చింతకాని మండల సమితి తరపున ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి కి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను అని ఒక ప్రకటనలో తెలియజేశారు.





# రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అధునీకరించిన సిటీ ఆర్మడ్ రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ (అడ్మిన్ మరియు యంటివో) కార్యాలయాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం విధులు సజావుగా, సౌకర్యవంతంగా నిర్వహించేలా ఫర్నీచర్, తదితర ఏర్పాట్లు చేయించారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి, ఏ ఆర్ ఏసిపిలు సుశీల్ సింగ్, నర్సయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగులమీరా, పాల్గొన్నారు.

# పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని ప్రకాష్ నగర్ లో గల పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.



సీసీ కెమెరాల పర్యవేక్షణ, పనితీరు పరిశీలించారు.రోడ్ల మరమ్మత్తులు, వర్షాలతో దెబ్బతిన్న సీసీ కెమెరాలను వెంటనే పునరుద్ధరించాలని సూచించారు. నేరాల నియంత్రణలో కీలకంగా పనిచేస్తున్న సీసీ కెమెరాల ఏర్పాటు పై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.





# భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గత ఏడాది నవంబర్ లో విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు బాణాల రామచారి కి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రముగా గాయపడి తన కాలు కోల్పోయాడు..ఈ నేపథ్యంలో యాక్సెస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము రూ. 15 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హోంగార్డు కు అందజేశారు. కాలు కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్న హోంగార్డు కుపోలీస్ కమిషనర్ సూచనలతో వైరా ఎస్ఐ రామారావు చొరవ తీసుకుని విజయవాడ కు చెందిన స్వచ్ఛంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఇటీవల అదునాతన కృత్రిమ కాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఆర్ ఏ సి పి సుశీల్ సింగ్, హోమ్ గార్డ్ ఆర్ ఐ సురేష్, వైరా ఎస్ ఐ రామారావు , హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బంక శ్రీను, సీ సి వెంకటేశ్వర్లు, డి రవిబాబు, సిహెచ్ నాగరాజు, డి రమేష్, రహీమ్, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# టిన్నర్ ఆయిల్ డబ్బాలు స్వాధీనం చేసుకున్న ఎస్సై వెంకటకృష్ణ..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ పట్టణంలో పలు దుకాణాలను తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తల్లాడ శివారులోనీ భారత పెట్రోల్ బంక్ పక్కన ఒక షెడ్డులో అక్రమంగా నిల్వ ఉన్న పది టిన్నర్ ఆయిల్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకొని మనోజ్ కుమార్ శర్మ అనే అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమ వ్యాపారాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంట తల్లాడ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# జోగులాంబ టెంపుల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలి

- రూ. 382.5 కోట్లతో ఆలయం సమూల అభివృద్ధి
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశం
- జోగులాంబ మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:





అలంపూర్ జోగులాంబ టెంపుల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జోగులాంబ ఆలయ మాస్టర్ ప్లాన్ పై ఎండోమెంటు ఉన్నతాధికారులతో మంత్రి సురేఖ, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎండోమెంటు డిపార్టుమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకటరావు, తెలంగాణ ధార్మిక్ అడ్వజర్ గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... జోగులాంబ ఆలయాల అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు వివరించారు. కృష్ణ తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో జోగులాంబ శక్తి పీఠం ఉందని... ఈ టెంపుల్ ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో భక్తులు, సందర్శకులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలోనే వచ్చినా... ఆ మేరకు నిర్మాణ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ టెంపుల్‌ను మూడు విడతల్లో అభివృద్ధి చేస్తున్నామని, మొత్తం రూ. 382.5 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నట్టు వివరించారు.

# మాజీ ఎంపీ నామ చేతుల మీదుగా నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభం

- ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించాలి
- మాజీ ఎంపీ నామ

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:





ఖమ్మం నగరం, మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హోల్‌సేల్‌రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఈ ఫార్మా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎలైట్ ఎస్2 ఫార్మా డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ ఔషధ షాప్ ద్వారా మూడు రాష్ట్రాల్లో నాణ్యమైన మందులను అందించనున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నామ, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య లు షాపులో ఏర్పాటు చేసిన మందుల విభాగాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బంది తో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ లతో ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల, తెలంగాణ ముచ్చట్లు:

దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మండల స్థాయి నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యాచరణపై చర్చించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈసారి స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నదే లక్ష్యమని తెలిపారు. ప్రజల్లో విశ్వాసం పెంపొందించే విధంగా నాయకులు పనిచేయాలన్నారు. మహిళలు, యువత ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలన్నారు. వారి ఎనర్జీని పార్టీ విజయానికి వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలుసుకుని పార్టీ విధానాలను వివరించాలని, బూత్ స్థాయిలో కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. డోర్ టు డోర్ ప్రచారానికి కార్యాచరణ రూపొందించాలని, సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. మహిళా విభాగం, యువజన విభాగాలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన రిసోర్సులు, నాయకత్వ మార్గదర్శనం పార్టీ అందిస్తుందన్నారు.

ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల మాజీ అధ్యక్షుడు ఉప్పల సురేష్ బాబు, యువజన అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ఎస్టీ సెల్ భూక్యా సజ్జన్, బీసీ సెల్ కాడబోయిన గణేష్, మైనారిటీ సెల్ మహ్మద్ రసూల్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు వడ్లకొండ తార, మండల మహిళా అధ్యక్షురాలు భోగాల మాలతీ రెడ్డి, నాయకులు బోనగిరి యాకస్వామి, ఓడపల్లి రవీందర్, దావేర అనిల్, మహ్మద్ జాకీర్, రామచందర్ నాయక్, రెడ్డి రాజుల రమేశ్, ఇతర మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపు కోసం ఎంఆర్‌పీఎస్ గ్రామ సదస్సు

ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:

వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, కండరాల క్షీణతతో బాధపడుతున్న వారు, డయాలసిస్, హెచ్ఐవీ బాధితులు, గీత కార్మికులు తదితరులకు పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నారాయగిరి గ్రామంలో గ్రామ సదస్సు నిర్వహించారు.

పద్మశ్రీ మానవహక్కుల ఉద్యమకారుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నిర్వహించిన ఈ సదస్సును ఎంఆర్‌పీఎస్ సీనియర్ నేత వక్కల ప్రభాకర్ మాదిగ నేతృత్వంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్‌పీ జిల్లా ప్రతినిధి, ఎంఆర్‌పీఎస్ మండల ఇన్‌చార్జి గంగారపు శ్రీనివాస్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా గంగారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెన్షన్లను పెంచాలి. వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులకు కనీసం రెండు వేల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయల వరకు పెన్షన్ ఇవ్వాలి. డయాలసిస్, హెచ్ఐవీ, కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి నాలుగు వేల నుంచి ఆరు వేల రూపాయలు ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. ఆగస్టు 7న హనుమకొండలో జరగబోయే సన్నాహక సదస్సుకు, ఆగస్టు 13న హైదరాబాద్‌లో నిర్వహించబోయే వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జనకు ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో జిల్లా నేతలు పుట్ట ప్రశాంత్ మాదిగ, మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్, దుస్సా ఐలయ్య, అలకుంట మల్లయ్య, కొలపెల్లి సత్తమ్మ, గొడుగు ఐలయ్య, మాచర్ల పెద్దులు, కేమ్మసారి ఉప్పలయ్య, దాసరి నర్సయ్య, భూక్యా లక్ష్మి, గొట్టిముక్కల వెంకటస్వామి, దాసరి కుమార్, వక్కల మల్లయ్య, దొంత మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌సీసీ క్యాంపులో డ్రోన్ శిక్షణ

– 200 మంది కేడెట్లకు ప్రత్యేక శిక్షణ

వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:






కాకతీయ విశ్వవిద్యాలయం మైదానంలో జులై 24 నుంచి ఆగస్టు 2 వరకు నిర్వహిస్తున్న ఇంటర్ గ్రూప్ ఎన్‌సీసీ శిక్షణా శిబిరం (క్యాంప్)లో భాగంగా, డ్రోన్ వినియోగంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ శిక్షణను 4వ తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ వరంగల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

ఈ శిబిరంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 7 గ్రూపుల నుంచి దాదాపు 200 మంది ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొంటున్నారు. మొత్తం 9 విభాగాల్లో శిక్షణలు అందిస్తున్నారు. ముఖ్యంగా, రక్షణ రంగంలో డ్రోన్‌ల వినియోగం, వాటి సాంకేతికతపై శిక్షణను అందించడం కేడెట్ల మధ్య పోటీలు నిర్వహించి, తదుపరి జాతీయ స్థాయి శిబిరాల కోసం ఉత్తములను ఎంపిక చేస్తున్నారు.

డ్రిల్ విభాగంలోనూ శిక్షణతోపాటు పోటీలు నిర్వహించబడుతున్నాయి. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారు ఆల్ ఇండియా వాయుసేన శిబిరం వంటి జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ శిబిరాన్ని వింగ్ కమాండర్ శ్రీ ఆశిష్ భాస్కర్ ధానాకే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శిక్షణ, పర్యవేక్షణ బాధ్యతలను కర్ణల్ అమిత్ పాండే, వింగ్ కమాండర్ శ్రీ వి.కే. ఆర్యా, లెఫ్టినెంట్ కమాండర్ శ్రీ గణేశ్, శిక్షకుడు సుమిత్ కిషన్లు నిర్వహిస్తున్నారు. క్యాంప్ అడ్జుటెంట్‌గా జేడబ్ల్యూఓ ఆర్.కే. శర్మా, ఏరో మోడలింగ్ శిక్షకుడిగా శ్రీ శ్యామ్, ఆయుధ శిక్షణ బాధ్యతలు సర్జెంట్ ఫణీంద్ర నిర్వహిస్తుండగా, జిసిఐ షీతల్ రానా క్యాంపుకు సంబంధిత విధుల్లో నిమగ్నంగా ఉన్నారు.

# గుండ్ల వెంకటేశ్వర్లును పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని..

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



తల్లాడ మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం పరామర్శించారు. ఆయన కుమారుడు గుండ్ల రాకేష్ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తమ్మినేని ఆయన కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత రాకేష్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పెరిక నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# కవిత హాస్పిటల్ లో అరుదైన ఆపరేషన్

- మహిళ కడుపులో నుంచి 10 కేజీల కణితి తొలగింపు ...

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



వైరా లోని కవిత హాస్పిటల్ లో గురువారం డాక్టర్ కవిత మహిళ కడుపులో నుంచి 10 కేజీల కణితిని ఆపరేషన్ చేసి తొలగించారు. వైరా మున్సిపాలిటీ దిద్దుపూడి గ్రామానికి చెందిన కొత్తపల్లి మరియమ్మ గత కొన్ని రోజులుగా కడుపులో నొప్పితో ఇబ్బంది పడుతున్నారు. వైరాలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కవిత హాస్పిటల్ కి వచ్చి చూపించగా పరీక్షలు చేసిన డాక్టర్ కవిత మహిళ కడుపులో కణితి ఉందని గుర్తించారు. అనంతరం అరుదైన చక్ర చికిత్స చేసి మహిళ కడుపు నుండి 10 కేజీల కణీతి ని తొలగించారు.



# ఆశీర్వాదాలు.. పరామర్శలు

- ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా విడివోస్ కాలనీ వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు నెల్లూరి అచ్యుతరావు, పగడాల నరేందర్, జడల వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మందడపు శంకరరావు, ఆసిఫ్ అహ్మద్, బురాన్, లింగన్న బోయిన సతీష్ తదితరులు హాజరైనారు. అక్కడ నుండి ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు మనవడు బారసాల, నామకరణ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా వారి కుమార్తె సాయిసుధవెంకటేష్ దంపతుల కుమారుడు చిరంజీవి తన్విక్ ఆర్యన్ ఆశీర్వాదించారు అనంతరం ఖమ్మం పట్టణంలో ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ వాస్త్యవులు ప్రతాపనేని సుధాకర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కామంచికల్ గ్రామ మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ తో పాటు మధుసూదన్ రావు, శ్రీను నామ మిత్రులు డీజే నెహ్రూ, సీతాపతి, బొల్లెపల్లి కోటేశ్వరరావు కూడా ఉన్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు గుడిపూడి సుధాకర్ మాతృమూర్తి పద్మావతి మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు అలానే అదే కాలనీలో వడ్డే లెనిన్ చౌదరికు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పెర నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, మస్తాన్, రఘు, దేశబోయిన మంగారావు, నారుమళ్ల వెంకన్న, ఎదునూరి శ్రీను, వాసిరెడ్డి సుబ్బారావు, రామసీత, కోటేశ్వరరావు, ప్రసాద్, వెంకటరమణ, నాగేశ్వరరావు, షారుక్ లతో పాటు తెలుగు దేశం నాయకులు నరేష్, భూపతి, అంజి, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నామ, తాతా మధు, సండ్ర

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామ వాస్తవ్యులు తమిర వెంకటరెడ్డి, అనితల కుమార్తె వివాహం ఖమ్మం బైపాస్ రోడ్డు లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# కన్నడ కస్తూరి మరో బంపరాఫర్ కొట్టేసింది..!

కన్నడ కస్తూరి రుక్మిణి వసంత్‌కు మహర్దశ మొదలైంది. 'సప్తసాగరాలు దాటి' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకుల దృష్టిని కూడా ఆకర్షించిన ఈ బెంగళూరు భామ.. ప్రస్తుతం తమిళంలో విరివిగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. శివకార్తికేయన్‌కు జోడీగా ఏ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో తాను నటించిన 'మదరాసీ' చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలియజేశారు రుక్మిణి వసంత్. ఇదిలావుంటే.. 'మదరాసీ' విడుదల కాకముందే కోలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్ ఈ అందాల భామను వరించింది. తమిళ అగ్ర నటుడు విక్రమ్ కథానాయకుడిగా '96'ఫేం ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రంలో రుక్మిణి వసంత్ కథానాయికగా ఎంపికైంది. త్వరలోనే ఈ సినిమా సెట్స్‌కు వెళ్లనున్నట్టు సమాచారం. ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ చిత్రంలోనూ రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.



# అలా చేయడం తప్పేం కాదు..!



'ఈ రోజుల్లో అందంగా కనిపించేందుకు ప్రతి ఒక్కరూ కాస్మోటిక్ సర్జరీలు చేయించుకుంటున్నారు. అదేం తప్పు కాదు. అయితే.. ఈ విషయంలో మహిళలను మాత్రమే బ్లేమ్ చేయలేం. కాస్మోటిక్ సర్జరీలను ఆశ్రయిస్తున్న పురుషులు ఈ రోజుల్లో చాలామంది ఉన్నారు. అంతెందుకు సినీ పరిశ్రమలోనే అలాంటి వాళ్లు కోకొల్లలు.' అంటూ బాంబ్ పేల్చారు ఒకనాటి బాలీవుడ్ అందాలతార కాజోల్. ఆమె నటించిన 'సర్ జమీన్' చిత్రం రీసెంట్‌గా ఓటీటీలో విడుదలైంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అందం, గ్లామర్ గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడిరచారు కాజోల్. 'అందం లేనివాళ్లు అందంగా కనిపించాలని కోరుకోవడంలో తప్పేంలేదు. కెమెరా ముందు నటించే అవకాశం ఉన్నప్పుడు, అందం కోసం కొన్ని ప్రయత్నాలు చేయడం సమర్థనీయమే. అలాంటి వారిని జడ్జ్ చేయకూడదు.' అని హితవు పలికారు కాజోల్. వయసు గురించి మాట్లాడుతూ 'ఈ మధ్య నా వయసు కొందరు సోషల్ మీడియావాళ్లకు సమస్యగా మారింది. నా దృష్టిలో ఏజ్ అనేది ఓ నంబర్ అంతే. జీవించడానికి నాకెన్నో అద్భుతమైన సంవత్సరాలు ఇంకా మిగిలివున్నాయి.' అంటూ పేర్కొన్నారు కాజోల్.

పవన్ కల్యాణ్‌కు కంగనారనౌత్ ఫస్ట్ ఛాయిస్ అట..

# బాలీవుడ్ క్వీన్ క్రేజీ రిప్లై

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ తొలిసారి హరిహరవీరమల్లు ప్రమోషన్స్ బాధ్యతను తీసుకున్న విషయం తెలిసిందే. ఇదివరకెన్నడూ లేని విధంగా ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. ఓ హిందీ మీడియాతో జరిపిన చిట్ చాట్ సెషన్‌లో పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్‌పై స్పందిస్తూ రిప్లై ఇచ్చింది బాలీవుడ్ భామ కంగనరనౌత్. బాలీవుడ్ హీరోయిన్‌తో నటించాల్సి వస్తే.. ఎవరికి ఛాన్స్ ఇస్తారని పవన్ కల్యాణ్‌ను అడిగారు. దానికి కంగనారనౌత్ పేరు చెప్పాడు పవన్ కల్యాణ్. ఎమర్జెన్సీలో కంగనారనౌత్ ఇందిరాగాంధీ పాత్రను పోషించిన తీరు బాగుంటుందని.. నేను ఖచ్చితంగా కంగనారనౌత్ లాంటి బలమైన వ్యక్తితో కలిసి పనిచేస్తానంటూ చెప్పాడు. ఇక ఈ కామెంట్స్ కాస్తా వైరల్ అయి కంగనారనౌత్ దాకా వెళ్లాయి. పవన్ కల్యాణ్ కామెంట్స్‌పై ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో స్మైలింగ్ (ప్రేమతో నవ్వుతూ), నమస్తే ఎమోజీలతో సమాధానమిచ్చింది. ఇది కాస్తా నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. పవన్ కల్యాణ్, కంగనారనౌత్.. ఇద్దరూ కూడా క్రిష్ దర్శకత్వంలో పనిచేశారని తెలిసిందే. అయితే ఈ ఇద్దరు కలిసి మాత్రం నటించలేదు. మరి పవన్ కల్యాణ్ కామెంట్స్, కంగనా రియాక్షన్‌తో ఈ ఇద్దరు కలిసి ఓ సినిమా చేయాలని కోరుకుంటున్నారు అభిమానులు, ఫాలోవర్లు. ఈ క్రేజీ కాంబో సిల్వర్ స్క్రీన్‌పై వస్తుందా.. లేదా.. ? అనేది కాలానికే వదిలేయాలి.





# ధర్మో రక్షతి రక్షితః

జగదీష్ ఆమంచి నటిస్తూ, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన మైథలాజికల్ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'యముడు'. 'ధర్మో రక్షతి రక్షితః' అనేది ఉపశీర్షిక. శ్రావణి శెట్టి కథానాయిక. త్వరలో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో ఈ సినిమా ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అతిథులుగా విచ్చేసిన నిర్మాత బెక్కం వేణుగోపాల్, కె మ్యూజిక్ సీఈవో ప్రియాంక ఆడియోను లాంచ్ చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. జగదీష్‌ఆమంచి మాట్లాడుతూ 'ప్రస్తుతం ఎక్కడ చూసినా అక్రమ సంబంధాలు, హత్యలు, కుట్రలకు చెందిన వార్తలే వినిపిస్తున్నాయి. ఆ పాయింట్‌లోనే ఈ సినిమా తీశాను. అందరినీ ఆలోచింపజేసే సినిమా ఇది' అని తెలిపారు. ఇంకా శ్రీమల్లిక, శ్రావణి శెట్టి, ఆకాష్, సంగీత దర్శకుడు భవానీ రాకేష్, స్క్రీన్‌ప్లే రైటర్ శివ కుంద్రపు, డీవోపీ విష్ణురెడ్డి వంగా తదితరులు మాట్లాడారు. ఈ చిత్రానికి రచన: హరి అల్లసాని, జగదీష్ ఆమంచి, నిర్మాణం: జగన్నాథ పిక్చర్స్.

# స్టంట్ మాస్టర్‌తో గోపీచంద్ కొత్త సినిమా..!



గోపీచంద్ ప్రస్తుతం ఘాజీ ఫేం సంకల్ప్‌రెడ్డి డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపై ఫోకస్ పెట్టాడు. ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్లే కంటే ముందే గోపీచంద్ మరో సినిమాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడంటూ ఓ వార్త ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ఈ సారి గోపీచంద్ సినిమా చేయబోతుందెవరితోనో తెలుసా..? గతేడాది భీమా, విశ్వం సినిమాలతో ప్రేక్షకులకు హాయ్ చెప్పాడు గోపీచంద్. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద గోపీచంద్ అభిమానులు, మూవీ లవర్స్‌ను నిరాశ పరిచాయి. ప్రస్తుతం గోపీచంద్ ఘాజీ ఫేం సంకల్ప్‌రెడ్డి డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపై ఫోకస్ పెట్టాడు. ఈ మూవీ ప్రొడక్షన్ దశలో ఉంది. కాగా ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్లే కంటే ముందే గోపీచంద్ మరో సినిమాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడంటూ ఓ వార్త ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ఈ సారి గోపీచంద్ సినిమా చేయబోతుందెవరితోనో తెలుసా..? పాపులర్ ఫైట్ మాస్టర్ వెంకట్‌తో ఈ సినిమా ఉండబోతుందట. ఈ మూవీతో వెంకట్ డైరెక్టర్‌గా మారబోతుండటం విశేషం. హై ఆక్టేన్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. డాకు మహారాజ్, భగవంత్ కేసరి సినిమాలకు అదిరిపోయే స్టంట్స్ కంపోజ్ చేశాడు వెంకట్. ఈ ఫైట్ మాస్టర్ చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశాడట గోపీచంద్. ఈ చిత్రాన్ని యాత్ర, యాత్ర 2 లాంటి పొలిటికల్ బయోపిక్స్ తెరకెక్కించిన 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుందని సమాచారం. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఆగస్టు 9వ తేదీన ఈ సినిమా ప్రకటన కూడా ఉండనుందని తెలుస్తోంది. మొత్తానికి గోపీచంద్ ఈ సారి ఫైట్ మాస్టర్ చెప్పిన కథతో సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. కొత్తదనంతో కూడిన సినిమాను ప్రేక్షకులకు అందించాలని చూస్తున్న గోపీచంద్ మరి ఈ సారి రూట్ మార్చి స్టంట్ మాస్టర్‌తో చేయబోతున్న సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.

# సమంత ఫిట్‌నెస్ ఛాలెంజ్..!

సమంత రూత్ ప్రభు%ౌ% కేవలం తెలుగు సినీ ఇండస్ట్రీలోనే కాదు, దేశవ్యాప్తంగా తన టాలెంట్, గ్లామర్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి. కెరీర్ ప్రారంభం నుంచే ఆరోగ్యంగా, ఫిట్‌గా కనిపించిన సమంత, మధ్యలో కొంతకాలం ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డా, ఇప్పుడు తిరిగి ఎప్పటిలాగే ఆరోగ్యంగా, మరింత ఎనర్జీతో కనిపిస్తున్నారు. ఫిట్‌నెస్ విషయంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వైవిధ్యమైన కథలు, పాత్రలు ఎంచుకోవడంలో ముందుండే సమంత, తన ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల కూడా అదే స్థాయిలో శ్రద్ధ చూపుతున్నారు. సోషల్ మీడియాలో తరచూ తన వర్కౌట్ వీడియోలు, హెల్త్ టిప్స్, డైట్ రొటీన్స్ పంచుకుంటూ ఫాలోవర్స్‌కి ప్రేరణనిస్తున్నారు. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఓ జిమ్ ఛాలెంజ్ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోలో సమంత ఇద్దరు ట్రైనర్లతో కలిసి హ్యాంగింగ్ బార్‌పై ఒక డిఫికల్ట్ మూవ్ ట్రై చేశారు. చేతులలోఉన్న బలంతో శరీరాన్నిపైకి లేపే ఈ వర్కౌట్ తక్కువ మంది మాత్రమే చేయగలిగిన కష్టమైన వర్కవుట్. ఇది సమంత సాధారణంగా చేసే రొటీన్ వర్కవుట్ కాదు. స్పెషల్ ఛాలెంజ్ మోడ్‌లో ఆమె చేసిన ఈ ఎక్సర్‌సైజ్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. వీడియోలో సమంత చూపించిన ఫోకస్, పట్టుదల ప్రత్యేక హైలైట్‌గా నిలుస్తోంది. ట్రైనర్లు కూడా ఆమెతో పోటీపడుతూ వర్కౌట్ చేయడం మరింత ఆసక్తికరంగా మారింది. ఫిట్‌నెస్ పట్ల సమంత చూపిస్తున్న డెడికేషన్ అందరిని ఆకట్టుకుంటుంది. మరోవైపు ఆమె తన ప్రయాణంలో ఎదురైన సవాళ్లు, ఫెయిల్యూర్స్, విజయాలను నిస్సహాయంగా షేర్ చేయడం నిజాయితీకి నిదర్శనం అంటున్నారు. ఇప్పటికే మయోసైటిస్ అనే వ్యాధిని జయించిన సమంత, మళ్లీ ఫుల్ ఎనర్జీతో కెరీర్‌లోకి దూసుకుపోతుంది. తాజాగా 'శుభం' అనే చిత్రానికి నిర్మాతగా మారి చిన్న క్యామియో చేశారు. ఇప్పడు తన ప్రొడక్షన్ లో "మా ఇంటి బంగారం" సినిమాతో రాబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. అభిమానుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫిట్‌నెస్, సినిమాలు, ప్రొడక్షన్..ఇలా ప్రతి రంగంలోనూ సమంత తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతోంది.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in